క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా మోహన్, ప్రధాన కార్యదర్శిగా నరేష్, కోశాధికారిగా తిరుపతి కుమార్ ఎన్నికయ్యారు. రెండు సంవత్సరాలపాటు ఈ నూతన కార్యవర్గం పనిచేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ గంగారెడ్డి తెలిపారు.

మున్నూరుకాపు సంఘం..



నిజామాబాద్‌నాగారం: నగరంలోని గంగస్థాన్ మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మారు పెద్ద రమేష్, గౌరవ అధ్యక్షుడిగా జిలకర కిషన్, ప్రధాన కార్యదర్శిగా అంజయ్య, ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఆకుల అనిల్, లక్క సురేష్, మొట్టల పురుషోత్తం, బాసెట్టి శ్రీనివాస్, బండారు రవి, పూజారి వంశీ,కంచర్ సంతోష్ ఎన్నికయ్యారు.

సీపీఆర్‌పై అవగాహన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని బస్వాగార్డెన్స్‌లో ఆదివారం జేసీఐ వారోత్సవాల్లో భాగంగా డాక్టర్ అనుపమ సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. గుండెపోటుకు గురైన వారికి సీపీఆర్ ద్వారా సత్వర చికిత్స కోసం తైక్వాండో విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహనకల్పించారు. జేసీఐ ప్రతినిధులు నయన్, మనోజ్ కుమా ర్, సభ్యులునిపుణ్, జైపాల్ ఉన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు



ఖలీల్‌వాడి: ఎమ్మెల్సీ, టీపీసీసీ నూతన అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను హైదరాబాద్‌లో టీపీసీసీ ఆధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం మహేష్ కుమార్ నాయకత్వంలో ముందు సాగుతుందని ఆయన అన్నారు.

జోస్ అలుక్కాస్ సమాజ సేవలు అభినందనీయం



నిజామాబాద్ రూరల్: జోస్ అలుక్కాస్ జువెలరీ సంస్థ ప్రభుత్వ పాఠశాలకు చేయూతను అందించడం అభినందనీయమని మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. జోస్ అలుక్కాస్ జువెలరీ షోరూంలో ఆదివారం సీఎస్ఆర్ ఫండ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ బోధన సామగ్రి కోసం చెక్కులను అందజేశారు. కార్యక్రమానికి మేయర్ హాజరై, మాట్లాడారు. ఖలీల్‌వాడి ప్రభుత్వ పాఠశాలకు రూ. రూ.2.80 లక్షల విలువచేసే డిజిటల్ టీవీలు, సీసీ కెమెరా సిస్టం, ఫర్నిచర్ తదితర వసతులు అందజేశారు. జండాగల్లి ప్రైమరీ స్కూల్‌కు రూ. 1లక్ష 92వేల వ్యయంతో డిజిటల్ స్మార్ట్ టీవీ, మైక్‌సెట్, మినరల్ వాటర్ ప్లాంట్, బుక్ సెల్ఫ్ అందజేశారు. బ్రాంచ్ మేనేజర్ ధనీష్, అసిస్టెంట్ మేనేజర్ సజయ్, అకౌంట్స్ మేనేజర్ సజేష్, హెచ్ఎం రాంచందర్ గైక్వాడ్, వాసుదేవరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో షాపును మార్చాలి

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎంట్రీ మార్గంలో కొత్త ఏర్పాటు చేస్తున్న షాపును మార్చాలని స్థానిక దుకాణదారుడు వాహిదుల్లా ఖాన్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆర్టీసీ అధికారులు 2022 అక్టోబర్‌లో దుకాణాల కోసం టెండర్లు పిలిస్తే తాను రూ.10,800కు టెండర్ దక్కించుకొని సదరు స్థలం పక్కన ఫ్రూట్స్ అండ్ జ్యూస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ షాపు నిర్వహించడానికి ఐదేళ్లు ఆర్టీసీ అధికారులు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇటీవల టెండర్‌లను నిర్వహించగా సదరు షాపుకు రూ. 60వేల వరకు ధర పలికింది. దీంతో అధికారులు తక్కువ ధర ఉందని నా టెండర్‌ను రద్దు చేస్తూ నోటీసులు ఇచ్చారన్నారు. దీనిపై హైకోర్టుకు వెళ్లగా నిర్మాణ పనులపై స్టే ఇచ్చిందన్నారు. అయినా సదరు దుకాణ నిర్వాహకులు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈవిషయమై ఆర్ఎం జానీరెడ్డిని వివరణ కోరగా నిబంధనల ప్రకారనే టెండర్ రద్దు చేశామన్నారు. అక్కడ అవే సెంటర్లు ఉంటాయని, మార్చడానికి వీలులేదన్నారు. కోర్టు తీర్పు వచ్చే వరకు చూస్తామన్నారు.



గాయత్రినగర్‌లో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



నగరంలోని గంగాస్థాన్‌లో..




తెలంగాణ యూనివర్సిటీ ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌లో..



పడకల్ గ్రామంలో..

కొలువుదీరిన గణనాథులు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శనివారం వినాయక చవితి పండుగ సందర్భంగా గణనాథులు కొలువు దీరారు. అయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లోని వీధివీధినా స్థానిక యువజన యూత్ కమిటీలు, కుల సంఘాలు, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి, గణనాథులను ప్రతిష్ఠించారు. అలాగే ప్రజలందరూ తమ గృహాల్లోనూ ప్రత్యేక అలంకరణలు వేసి చిన్ని గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గణనాథులను వాహనాల్లో ఊరేగింపుగా తీసుకువచ్చారు. పండుగ సందర్భంగా నగరంతోపాటు, పలు గ్రామాల్లో వివిధ స్వచ్ఛంద సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. నిజామాబాద్‌లో కొలువుదీరిన విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. వర్నిరోడ్డులో ఏర్పాటు చేసిన గుమ్మడికాయల గణనాథుడు, మమ్మదేవినగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని మరో రూపం వినాయకి అమ్మవారు, చెట్టు తొడిమేలతో ఏర్పాటు చేసిన గణనాథుడు, బురుడుగల్లిలో వినాయక ఇతడి విగ్రహాలతో గణనాథుడు, పోచమ్మగల్లిలోని రవితేజ యూత్ ఏర్పాటుచేసిన 63 అడుగుల మట్టి గణనాథులను భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.



నగరంలో శ్రీభక్త హిందూ గణేశ్ మండలి ఆధ్వర్యంలో గుమ్మడికాయలతో ఏర్పాటు చేసిన గణనాథుడు



ధర్పల్లిలో గణనాథుడిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న యువకులు



పోచమ్మగల్లిలో రవితేజ యూత్ ఆధ్వర్యంలో..



ఖిల్లా రోడ్డులో అద్దాలతో చేసిన గణనాథుడు



బజరంగ్‌యూత్ ఆధ్వర్యంలో..



బురుడుగల్లిలో రవీంద్ర గణేశ్ మండలి ఆధ్వర్యంలో..



ఘన్‌పూర్‌లో..



నగరంలోని జెండాగల్లిలో..



బర్దిపూర్ గ్రామంలో..



మమ్మదేవినగర్‌లోని రైజింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో..



తాళ్లరామడుగులో..



పెద్దబజార్‌లో..



రూరల్ మండలంలో..



మోపాల్ మండలకేంద్రంలో ..

సమాజాన్ని చైతన్యపర్చడంలో కవుల పాత్ర కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్..



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గోసేవా సమితి సభ్యులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): సమాజాన్ని చైతన్యపర్చడంలో కవుల పాత్ర కీలకమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో భక్తి ఆధ్యాత్మిక కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. కవులు ప్రజలను ఆధ్యాత్మికం వైపు నడిపించే విధంగా కవిత్వాలు రచించాలని కోరారు. స్వర్ణ సమత, చిదుర మాణిక్యం, వసంత, తదితర కవులు గానం చేశారు. బోర్గాం(పి) పాఠశాల విద్యార్థులు, బాలకవులు చిరంజీవి భవ్య శ్రీ, పాయల్, మధుప్రియ తొలిసారిగా తమ కవిత్వాన్ని విన్పించారు. అనంతరం కవులను ప్రశంసాపత్రాలతో సత్కరించారు. తల్లావజ్ఞ మహేష్‌బాబు, గణపతి అశోక్‌శర్మ, చింతల శ్రీనివాస్ గుప్తా, కవులు పాల్గొన్నారు.

గోమాత ఎంతో శ్రేష్టమైంది

నిజామాబాద్ రూరల్: గోమాత ఎంతో శ్రేష్టమైందని, గోవులో సర్వదేవతలు నెలకొని ఉన్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని గోకుల్ గోసేవ సమితి ఆదివారం ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం గోవులకు పూజలు నిర్వహించారు. తొడుపునూరు రామ్మోహన్, అల్లాడి రాజ్‌కుమార్, అరవపల్లి బాలశేఖర్, టీఎస్ వ్యాస్, సతీష్, సురేష్, శ్రీధర్, నగేష్, రమేష్, రాజశేఖర్, ప్రమోద్ కుమార్, మామిడి సంతోష్, కాటిక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జెండా బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు



నిజామాబాద్ రూరల్: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఈనెల 4న జెండా బాలాజీ మందిరానికి జెండా చేరుకుంది. దాదాపు 18 రోజుల పాటు బాలాజీ మందిరంలో జెండా ఉంటుందని ఆలయ ఈవో వేణు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భక్తులు జెండాను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. ప్రత్యేక పూజలు ఆచరించి నైవేద్యాలు సమర్పించారు.



మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,200	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	68,450		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	20	40
బీరకాయ	35	50	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	50
పాలకూర	80	120	కరివేపాకు	40	60
మెంతికూర	80	120	చామగడ్డ	40	60
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	30	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఫిషియన్)

స్క్రీన్-1 35 చిన్నకథ(తెలుగు)-10.10
సరిపోదాశనివారం-12.55,7.15,10.25

స్క్రీన్-2 గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10, 10.35
35 చిన్నకథ(తెలుగు)-1.30, 4.20

స్క్రీన్-3 గ్రేటెస్ట్(తెలుగు)-12.40,4.10
35 చిన్నకథ(తెలుగు)- 7.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 35-చిన్నకథ(తెలుగు)-12.30
సరిపోతు శనివారం-3.35,10.30
స్త్రీ-2(హిందీ)-7.10

స్క్రీన్-2 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-10.30,2.15,6.00,9.45

స్క్రీన్-3 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15
35-చిన్నకథ(తెలుగు)-4.00,7.05,10.10

స్క్రీన్ -4 స్త్రీ-2(హిందీ)-1.10,4.25,10.15
స్పీడ్-220(తెలుగు)-7.40

లలితామహల్ సరిపోదా శనివారం (తెలుగు)

దేవి ది గోట్(తెలుగు)

నటరాజ్ గబ్బర్‌సింగ్ (తెలుగు)

విజయ్ 35 చిన్నకథ (తెలుగు)-

వర్షానికి దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన



వర్ని: మండలంలోని హుమ్నపూర్ గ్రామంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను ఆదివారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహత్ పరిశీలించారు. బాధితులకు నష్టపరిహారం అందించేందుకే డివిజన్‌లో పర్యటించి, ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు ఆయన వెల్లడించారు. అన్ని గ్రామాల్లో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వ హిస్తున్నారని, బాధితులు స్థానిక అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. తహసీల్దార్ సాయిలు పాల్గొన్నారు.

ఆకునూరి మురళిని కలిసిన జిల్లా నాయకులు



సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిని శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖైసర్, నరేందర్‌సింగ్ కలిశారు. యూనివర్సిటీల్లో మైనారిటీల విద్యాభివృద్ధి విషయమై చర్చించారు.

సంక్షిప్తం

ఎల్‌వోసీ అందజేత



డిచ్‌పల్లి: మండలంలోని కమలాపూర్ గ్రామంలో ఓ బాధితుడి వైద్య చికిత్స కోసం రూ.4లక్షల ఎల్‌వోసీని ఆదివారం బాధిత కుటుంబానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్ అందజేశారు. న్యాస రాజేశ్వర్, పెద్దోళ్ల శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే



సిరికొండ: మండల కేంద్రంలోని కామధేను జూనియర్ కళాశాలలో ఆదివారం ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులు నృత్యాలతో హోరెత్తించారు. ప్రిన్సిపాల్ పుప్పాల లక్ష్మీనర్సయ్య, బాశెట్టి లింబాద్రి, అధ్యాపకులు నరేందర్, ప్రశాంత్, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

10న సాయిబాబా ఆలయంలో వేలంపాట

నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవనగర్ సాయిబాబా ఆలయంలో భక్తులు కొట్టిన కొబ్బరికాయలను పోగుచేయడానికి బహిరంగ వేలంపాట ఈనెల 10న నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో శ్రీరాంరవీందర్‌గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.5వేలకట్టి పాల్గొనాలని, ఉదయం 11 గంటలకు వేలం ప్రారంభం అవుతుందని ఆయన వివరించారు.

మోడల్ స్కూల్‌లో నీళ్ల తొలగింపు



సిరికొండ: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిలిచిన వరద నీటిని తొలగించడానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేగాం సాయన్న చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాలతో ఆదివారం జేసీబీతో రోడ్డును తవ్వించి అందులో నుంచి నీళ్లు వెళ్లడానికి పైపు వేసి, సమీప పొలాలకు మళ్లించారు. బాకారం రవి, ఎర్రన్న, లింగారెడ్డి, జలంధర్, నర్సారెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

ముత్యం సంస్మరణ సభ



నిజామాబాద్ రూరల్: నగరంలోని వినాయక్‌నగర్ బస్వాగార్డెన్‌లో ఆదివారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ నాయకుడు ముత్యం సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు పార్టీ నేతలు నివాళులు అర్పించారు. నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, ఆకుల పాపయ్య, ప్రత్యూష జమిని, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, గౌరెపాటి మాధవరావు, చలపతిరావు, వినాయక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

సెంట్రల్ లైటింగ్ ప్రారంభం



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో ఎంపీటీసీ నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ఆదివారం రాత్రి మాజీ ఎంపీపీలు సీహెచ్‌నర్సయ్య, కంచెట్టి గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్ ప్రారంభించారు. నిధులు ఇచ్చిన మాజీ ఎంపీటీసీ కుర్రి సవిత రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాస రాజేశ్వర్, సతీష్ రెడ్డి, షాదుల్లా, పెద్దోళ్ల శ్రీనివాస్, శక్కరికొండ సాగర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.